ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 10.03.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. స్పీకర్ ఓం బిర్లా పై ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై లోక్ సభ లో ఈరోజు చర్చ ప్రారంభమైంది.
2. జల జీవన మిషన్ ను 2028 వరకు పొడిగించడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలియచేసింది.
3. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు తమిళనాడు కేరళలో పర్యటిస్తారు.
4. దేశీయ వినియోగదారులకు వంట గ్యాస్ అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వ రంగా చమురు మార్కెటింగ్ సంస్థలు తెలియచేశాయి.

**FUR. REV EVE. LS-RESOLUTION:**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన తీర్మానంపై సభలో చర్చ ప్రారంభమైంది. మధ్యాహ్నం 12 గంటలకు సభ మొదటి వాయిదా తర్వాత తిరిగి సమావేశమైనప్పుడు, కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయకుండా స్పీకర్ ఓం బిర్లా అడ్డుకున్నారని, ప్రతిపక్ష మహిళా ఎంపీలపై అనవసర ఆరోపణలు చేశారని ఆయన ఆరోపించారు. సభలోని అన్ని వర్గాల విశ్వాసాన్ని పొందేందుకు అవసరమైన నిష్పాక్షికతను పాటించడంలో బిర్లా విఫలమయ్యారని కూడా జావేద్ ఆరోపించారు. ఈ చర్చలో పాల్గొన్న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రతిపక్షాల ఆరోపణలను తోసిపుచ్చారు. స్పీకర్ ఓం బిర్లా సభా కార్యకలాపాలను నిష్పాక్షికంగా నిర్వహించారని ఆయన పేర్కొన్నారు.

**BYTE RIJUJU**

గత నెలలో జరిగిన బడ్జెట్ సమావేశాల తొలి దశలో, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తాను ఈ సభలో మాట్లాడటానికి ఎవరి అనుమతి అవసరం లేదని అన్నారని రిజిజు గుర్తు చేశారు. అయితే, సభ్యులందరూ సమానమేనని, సభలో మాట్లాడాలంటే ప్రతి ఒక్కరికీ స్పీకర్ అనుమతి అవసరమని ఆయన స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీకి చెందిన ఏ ఒక్క సభ్యుడు కూడా ఎప్పుడూ కాగితాలు చింపి స్పీకర్‌పైకి విసరలేదని, సభకు అవమానం కలిగించే పనులు చేయలేదని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు కేవలం తమ రాజకీయ

ప్రయోజనాల కోసమే స్పీకర్‌పై ఈ తీర్మానాన్ని తెచ్చాయని మంత్రి విమర్శించారు. ఓం బిర్లా స్పీకర్‌గా ఉన్న కాలంలో అనేక సంస్కరణలు జరిగాయని, జీరో అవర్‌లో అత్యధిక సంఖ్యలో అంశాలు చర్చకు వచ్చాయని రిజిజు తెలిపారు. అంతకుముందు చర్చను ప్రారంభిస్తూ కాంగ్రెస్‌కు చెందిన గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాహుల్ గాంధీ ప్రసంగిస్తున్నప్పుడు స్పీకర్ పదేపదే అడ్డుకున్నారని ఆరోపించారు. సభా వ్యవహారాల్లో ఓం బిర్లా పక్షపాత ధోరణితో వ్యవహరించారని గొగోయ్ విమర్శించారు. ఈ తీర్మానం బిర్లాపై వ్యక్తిగత వ్యతిరేకతతో తెచ్చింది కాదని, సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యతతో తెచ్చినదని గొగోయ్ అన్నారు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రాజీవ్ రాయ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పీకర్ పదవిని కించపరిచిందని, డిప్యూటీ స్పీకర్ పదవికి ఎవరినీ నియమించలేదని విమర్శించారు. టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కోవిడ్-19 సమయంలో సభను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఓం బిర్లాను ప్రశంసించారు. లోక్‌సభ సజావుగా సాగేందుకు అనేక ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారని, బిర్లా హయాంలో పలు చారిత్రాత్మక బిల్లులు ఆమోదం పొందాయని ఆయన పేర్కొన్నారు. చర్చలో జోక్యం చేసుకున్న పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్.. సభలో గందరగోళం సృష్టిస్తున్న ప్రతిపక్ష ఎంపీలపై మండిపడ్డారు. ఇది సభా మర్యాదలకు విరుద్ధమని, 140 కోట్ల మంది పౌరుల భావోద్వేగాలను అవమానించడమేనని ఆయన అన్నారు. స్పీకర్‌పై ఒత్తిడి తెచ్చేందుకే ఈ తీర్మానాన్ని తెచ్చారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ఈ అంశంపై చర్చ కొనసాగుతోంది.

NSD

**CABINET:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఈరోజు జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం జల్ జీవన్ మిషన్ గడువును డిసెంబర్ 2028 వరకు పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. న్యూఢిల్లీలో మీడియాకు వివరాలు వెల్లడిస్తూ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్... ఈ మిషన్‌ను కేవలం మౌలిక సదుపాయాల కల్పన నుండి సేవా డెలివరీ దిశగా పునర్వ్యవస్థీకరిస్తున్నామని చెప్పారు. ఈ పథకం మొత్తం వ్యయాన్ని 8.69 లక్షల కోట్ల రూపాయలకు పెంచగా, అందులో కేంద్రం వాటాగా 3 లక్షల 59 వేల కోట్ల రూపాయలు లక్షల కోట్లు కేటాయించారు. దీనితో పాటు "సుజలం భారత్" అనే డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకువచ్చి, ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక ఐడి కేటాయించడం ద్వారా నీటి సరఫరాను డిజిటల్‌గా పర్యవేక్షించనున్నారు. మరో ప్రధాన నిర్ణయంలో భాగంగా తమిళనాడులోని చారిత్రాత్మక మదురై విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పించడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

బైట్ ... అశ్విని వైష్ణవ్ మధురై ఎయిర్ పోర్ట్

ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మధ్య జేవార్ అంతర్జాతీయ విమానాశ్రయానికి గ్రీన్‌ఫీల్డ్ కనెక్టివిటీ కల్పించేందుకు 3630.77 కోట్ల రూపాయల వ్యయానికి ఆమోదం తెలియజేసింది.

NSD

**PM-TAMIL NADU KERALAM**:

ప్రధానమంత్రి బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోదీ రేపు కేరళలోని ఎర్నాకుళం తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరగనున్న వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. దీనికి సంబంధించి ఆయన సోషల్ మీడియాలో వివరాలు తెలియజేస్తూ.. కేరళలో మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న అఖిల కేరళ ధీవర సభ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొంటానని తెలియజేశారు. అనంతరం కేరళలో ఇంధనం, రహదారులు, గ్రామీణ మౌలిక సదుపాయాలు  రైల్వే వంటి రంగాలకు చెందిన అనేక అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని పేర్కొన్నారు. రేపు మధ్యాహ్నం ఎర్నాకుళం జిల్లాలో జరిగే ఎన్డీయే బహిరంగ సభలో ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. కేరళలోని లెఫ్ట్ ప్రభుత్వం, కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ చేస్తున్న అవినీతి, దుష్పరిపాలనకు భిన్నంగా ఎన్డీయే సుపరిపాలన అందిస్తుందని ప్రధానమంత్రి చెప్పారు. రాష్ట్ర యువత ఆకాంక్షలను నెరవేరుస్తూ అభివృద్ధి ఆధారిత రాజకీయాలపై ఎన్డీయే దృష్టి సారిస్తుందని మోదీ చెప్పారు. మరోవైపు తమిళనాడు పర్యటన గురించి ప్రస్తావిస్తూ, తిరుచిరాపల్లిలో పెట్రోలియం, సహజ వాయువు, రోడ్లు రైల్వేలకు సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నట్లు ప్రధానమంత్రి వివరించారు. అనంతరం సాయంత్రం తిరుచిరాపల్లిలో జరిగే ఎన్డీయే ర్యాలీలో ఆయన పాల్గొంటారు.

NSD

**SIR**

పశ్చిమ బెంగాల్ లో ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ముందస్తు సవరణ ప్రక్రియలో పాల్గొంటున్న జుడీషియల్ అధికారులకు పూర్తిస్థాయి రవాణా ఇతర వసతుల సౌకర్యాలను కల్పించాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని  పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ప్రక్రియలో జుడీషియల్ అధికారులు తీసుకునే నిర్ణయాలపై వచ్చే అప్పీళ్లను పరిష్కరించడానికి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఏర్పాటు చేయవచ్చునని కూడా అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. అంతేకాకుండా, ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియలో జుడీషియల్ అధికారుల నిర్ణయాలకు వ్యతిరేకంగా వచ్చే అప్పీళ్లను విచారించేందుకు ఒక అప్పీలేట్ బాడీని (అప్పీళ్ల విభాగం) ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేయాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది.

NSD

**REV. INDIAN OIL-LPG SUPPLY**:

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ భారత్ పెట్రోలియం సంస్థలు ఎల్‌పిజి ఉత్పత్తిని పెంచడానికి గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యా సంస్థల వంటి అత్యవసర గృహేతర రంగాలకు గ్యాస్ అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకున్నట్లు ప్రకటించాయి. ఇతర గృహేతర రంగాల నుండి వచ్చే అభ్యర్థనలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల కమిటీ సమీక్షిస్తుందని, అవసరం ఉత్పత్తి లభ్యత ఆధారంగా ప్రాధాన్యత ఇస్తామని ఈ చమురు సంస్థలు సోషల్ మీడియాలో తెలియజేశాయి.

NSD

**LS-OPERATION KAVACH:**

దేశ రాజధానిని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ఢిల్లీ పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ కవచ్' కింద గత రెండున్నరేళ్లలో 2,640 మంది డ్రగ్స్ విక్రేతలను అరెస్టు చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఢిల్లీ ఎక్సైజ్ చట్టం కింద 1,690 కేసులు, ఎన్డిపిఎస్ (NDPS) చట్టం కింద 851 కేసులు నమోదు చేసినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఢిల్లీ పోలీసులు ఇప్పటివరకు చరాస్, నల్లమందు, గంజాయి, స్మాక్, హెరాయిన్ వంటి 17 వేల కిలో గ్రాములకు పైగా మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు.

NSD

**REV RS - RURAL DEVELOPMENT MINISTRY:**

రాజ్యసభలో ఈరోజు గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ పనితీరుపై చర్చ జరిగింది. ఈ చర్చను బిజెపి ఎంపీ కె. లక్ష్మణ్ ప్రారంభించారు.

NSD

**SWISS OPEN BADMINTON**

బాసెల్‌లో ఈరోజు స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో భారత స్టార్ షట్లర్లు కిదాంబి శ్రీకాంత్, ఉన్నతి హుడా భారత సవాలుకు నాయకత్వం వహించనున్నారు. భారత క్రీడాకారులు పాల్గొనే మ్యాచ్‌లు రేపటి నుండి ప్రారంభమవుతాయి. అయితే, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పి.వి. సింధు ఈ స్విస్ ఓపెన్‌లో ఆడటం లేదు.

NSD

**FUR. REV EVE. LS-RESOLUTION:**

The Lok Sabha has taken up discussion on the resolution seeking the removal of Speaker Om Birla. Congress MP Dr Mohammad Jawed moved the resolution when the House met after the first adjournment at 12 noon. He alleged that Speaker Om Birla disallowed the Leader of the Opposition in the Lok Sabha Rahul Gandhi, and other opposition leaders to put forth their views

in the House and made unwarranted allegations against women MPs of the Opposition. Mr Jawed also alleged that Mr Birla failed to maintain the impartiality needed to command the confidence of all sections of the House. Participating in the discussion, Parliamentary Affairs Minister Kiren Rijiju negated the opposition's allegations, saying that Speaker Om Birla conducted the functioning of the House in an impartial manner. He said, during the first leg of the Budget Session last month, Leader of the Opposition Rahul Gandhi said that he does not need anyone's permission to speak in this House. Mr Rijiju said that all members are equal, and everyone needs the chair's permission to speak in the House. He said, not a single member of the Bharatiya Janata Party has ever torn papers and thrown at the Speaker, nor have they done anything that would bring shame to the House. The Minister said, the opposition parties have brought this resolution against the Speaker only to serve their political interests. Mr Rijiju said, during the tenure of Mr Birla as Lok Sabha Speaker, several reforms have taken place, and the highest numbers of matters have been raised during the Zero Hour. He said, under the leadership of Mr Birla, the Parliament has been made completely digital and paperless. He said, under the leadership of Mr Birla, in the 18th Lok Sabha, NDA MPs were given 321 supplementary questions, while opposition parties were given 364. He said, despite having a larger number of MPs in the government, Mr Birla gave more opportunities to opposition parties. Mr Rijiju said, apart from this, a total of one thousand 835 issues were raised during Zero Hour, out of which 56 per cent were given to the opposition. Earlier, initiating the discussion, Gaurav Gogoi of Congress said the leader of the Opposition in the House Rahul Gandhi was repeatedly interrupted by the Speaker during his speech on the Motion of Thanks to the President's address. He alleged that Speaker Om Birla acted with partial manner during the proceedings of the House. Mr Gogoi said, this resolution has been brought as a responsibility to protect the dignity of the House, not personally against Mr Birla. He said, the Speaker is not the voice of the government but the custodian of the rights of the entire House. Rajeev Rai of the Samajwadi Party said that the government undermined the position of the Speaker and no appointment was made for the Deputy Speaker post. He said, the post of Speaker is constitutional, not political. Mahuaaa Moitra of Trinamool Congress questioned Om Birla's tenure as Lok Sabha Speaker, alleging that the maximum number of suspension of opposition MPs was done in his tenure. She also alleged that mikes of the oppositions were deliberately switched off during the course of discussion and opposition MPs' adjournment notices were not allowed by the Speaker Om Birla on important issues. She also raised the issue of non-appointment of Deputy Speaker in the Lower House. Echoing the same view, TR Baalu of DMK also raised the issue of suspension of opposition MPs during the tenure of Speaker Om Birla. Lavu Sri Krishna Devarayalu of TDP lauded Speaker Om Birla for conducting the House during the Covid-19 pandemic. He said, several precautionary measures have been taken to conduct the smooth functioning of the Lok Sabha. He said, several historic bills have been passed during the tenure of Om Birla as a Speaker. Intervening in the discussion, Panchayati Raj Minister Rajiv Ranjan Singh alias Lalan Singh took a dig at opposition MPs for creating ruckus and disruption in the House, saying that it is against the decorum of the House and it is an insult of emotions of 140 crore citizens. He alleged that the resolution brought against the Speaker is aimed at creating pressure on him. Arvind Ganpat Sawant also raised a question over switching off the mikes of opposition members, alleging that the government undermined the position of the Speaker. Discussion is underway.

**CABINET:**

Cabinet today approved extension of Jal Jeevan Mission up to December 2028. Briefing media in New Delhi, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said Union Cabinet chaired by Prime Minister Narendra Modi today has approved Ministry of Jal Shakti's proposal to restructure and reorient the implementation of the Jal Jeevan Mission from infrastructure creation to a service delivery. For restructuring JJM focusing on structural reforms, Cabinet has approved enhancement of total outlay to 8.69 lakh crore rupees with total central assistance of 3.59 lakh crore. A uniform national digital framework, "Sujalam Bharat", shall be instituted under which every village shall be assigned a unique Sujal Gaon/ Service Area ID. This will digitally map the complete drinking water supply system from source to tap. Cabinet has also approved declaration of Madurai Airport in Tamil Nadu as an International Airport. Madurai Airport, located in the temple city of Madurai, is one of the oldest airports in the state. It serves as a crucial gateway to southern Tamil Nadu and plays a pivotal role in promoting tourism and pilgrimage, contributing to the overall growth of the region. Elevating Madurai Airport to International Status would enhance regional connectivity, promote trade, and drive economic development in the region. The airport's potential to attract international pilgrims and businesses aligns with the city's historical prominence. Meanwhile, Cabinet Committee on Economic Affairs today approved the revised total capital cost of 3630.77 crore rupees for the construction of Greenfield Connectivity to Jewar International Airport from Delhi-Faridabad-Ballabhgarh-Sohna Spur of the Delhi-Mumbai Expressway on Hybrid Annuity Mode in Uttar Pradesh and Haryana. This 31.42 kilometers long project corridor will provide direct and high-speed connectivity from South Delhi, Faridabad and Gurugram to Jewar International Airport. It will promote economic growth and logistics efficiency across National Capital Region. The corridor intersects Eastern Peripheral Expressway, Yamuna Expressway, and Dedicated Freight Corridor, enabling multimodal transport convergence. The elevated corridor is not merely a structural enhancement but a strategic enabler for urban transformation, regional connectivity, and national logistics efficiency. Its construction is important to unlock the full potential of the Jewar Airport-Delhi-Mumbai Expressway corridor and to ensure sustainable urban development in Faridabad. CCEA also gave its nod to development of a 4-lane corridor from Badnawar-Petlawad-Thandla-Timarwani section of NH-752D having a length of 80.45 kilometer with a total capital cost of 3,839.42 crore rupees. The approved corridor will provide connectivity of Ujjain to Timrawani interchange at Delhi Mumbai Expressway. The primary purpose of the proposed four-lane project corridor is to improve travel efficiency and is expected to reduce travel time by around hour. Cabinet Committee on Economic Affairs has approved two projects of Ministry of Railways with total cost of 4,474 crore rupees. These projects include Sainthia - Pakur 4th line and Santragachi - Kharagpur 4th line. The increased line capacity will significantly enhance mobility, resulting in improved operational efficiency and service reliability for Indian Railways. These multi-tracking proposals are poised to streamline operations and alleviate congestion.

The Centre has invoked the Essential Commodities Act 1955, amid the prevailing situation in West Asia, to regulate the production, maintain supply, equitable distribution and availability of natural gas for priority sectors. As per a notification of the Petroleum and Natural Gas Ministry, the priority of supply of natural gas has been given to sectors including Domestic Piped Natural Gas Supply, Compressed Natural Gas for Transport, LPG production including LPG shrinkage

requirements and Pipeline Compressor fuel and other essential pipeline operational requirements. Meanwhile, Indian Oil Corp Ltd, Hindustan Petroleum Corporation Limited and Bharat Petroleum in their social media posts have said that steps have been taken to enhance LPG production and prioritise its availability for domestic consumers and essential non-domestic sectors such as hospitals and educational institutions.

The Supreme Court has asked the Election Commission and West Bengal Government to provide full logistical support to judicial officers involved in the ongoing Special Intensive Revision of electoral rolls in the state. The top court said the Chief Justice of the High Court can form a bench of former Chief Justices and High Court judges to deal with appeals and asked the poll panel to issue a notification for setting up an appellate body to deal with the appeals against the judicial officers' decisions in the SIR process.

**PM-TAMIL NADU KERALAM**:

Prime Minister and Senior BJP leader Narendra Modi said that he is looking forward to attending various programmes in Ernakulam in Keralam and Tiruchirappalli in Tamil Nadu tomorrow. In a series of social media posts, Mr Modi said that in Keralam, he will attend the Golden Jubilee celebrations of Akhila Kerala Dheevara Sabha, a body working for the welfare of fishermen. He described the work carried out by the organisation as noteworthy. Mr Modi added that various development works will be inaugurated and foundation stones will be laid during a subsequent programme in the state. The Prime Minister said that these projects pertain to sectors such as energy, highways, rural infrastructure, railways and others. Later in the afternoon, he will address an NDA rally in Ernakulam district. Mr Modi said that the good governance agenda of NDA stands in contrast to loot and misgovernance of the Left government and the Congress-led UDF in Kerala. He added that the NDA will focus on development-oriented politics and fulfil the aspirations of the youth of the state. In another social media post, the Prime Minister said that he will lay the foundation stone for development projects covering petroleum, natural gas, roads and railways in Tiruchirappalli in Tamil Nadu. He noted that key projects include the foundation stone for the Bharat Petroleum Corporation Limited City Gas Distribution Network in the Nilgiris and Erode districts along with 89 rural road projects. He further said that he will join NDA leaders of the state for an NDA rally in Tiruchirappalli in the evening. Mr Modi said, the DMK government in the state is rattled by the NDA's rising popularity across Tamil Nadu. He added that the people of the state have seen through the misgovernance and unfulfilled promises of the DMK government and are connecting with the NDA's agenda of hope and progress.

**REV RS - RURAL DEVELOPMENT MINISTRY:**

Rajya Sabha today took up discussion on the working of the Ministry of Rural Development. Initiating the discussion, BJP MP K Laxman said that VB G RAM G Bill has uplifted the lives of people in villages. He praised it for being a very transparent scheme. He highlighted that under Pradhan Mantri Awas Yojana-Grameen, the government has not only constructed pucca houses for the needy, but also provided them dignity. He said schemes like MUDRA and UJJWALA have changed the lives of people in rural areas. Participating in the discussion, Congress MP Rajani Patil opined that the allocation for Rural Develoment in the Union Budget is not sufficient. She pointed out that farmers are struggling with inflation, and unemployment and they must be given every support. TMC's Md Nadimul Haque claimed that nearly 25 thousand crore

rupees is due under PM AWAS Yojana - Grameen to West Bengal. He alleged that this has deprived 11 lakh families of houses. Sulata Deo of BJD alleged that the Central government has not been able to uplift the adivasis of Odisha. CPI(M) MP Dr John Brittas alleged that VB G RAM G Bill has heaped 40 percent of the burden on the states. The discussion remained inconclusive. Later, the House took up Special Mentions after which it was adjourned for the day.

**REV. INDIAN OIL-LPG SUPPLY**:

Indian Oil Corp Ltd, Hindustan Petroleum Corporation Limited and Bharat Petroleum have said that steps have been taken to enhance LPG production and prioritise its availability for domestic consumers and essential non-domestic sectors such as hospitals and educational institutions. In a social media post, **the oil companies** said that requests from other non-domestic sectors will be reviewed by a committee of Executive Directors from Oil Marketing Companies and prioritised based on merit, necessity, and product availability. **The oil companies** said that for essential requirements from other sectors, submissions may be made to the committee by emailing at indanecareho@indianoil.in, edlpg@bharatpetroleum.in, lpg.sbu.head@hpcl.in.

**LS-OPERATION KAVACH:**

Delhi Police has arrested two thousand 640 drug peddlers in the last two and half years under Operation Kavach to make the national capital drug-free. The special operations have been carried out in various parts of the city and one thousand 690 cases were registered under the Delhi Excise Act and 851 cases under the Narcotics Drugs and Psychotropic Substances Act. Minister of State for Home Nityanand Rai said this in a written reply to a question in the Lok Sabha today. He informed that over 17 thousand kilogram of drugs like charas, opium, ganja, smack, heroin, poppy seed, and cocaine have been seized by Delhi Police.

Swiss Open Badminton tournament began today in Basel. India's star shuttlers Kidambi Srikanth and Unnati Hooda will spearhead the Indian challenge in the tournament. The matches featuring Indian players begin tomorrow. Two-time Olympic medallist P V Sindhu is not playing at Swiss Open.